కర్నూలు | నంద్యాల
వార్త
6 మార్చి 2026 శుక్రవారం పేజీలు 4

# వందశాతం చెత్తసేకరణలో.. ప్రజలే కీలకం



**– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు మున్సిపల్, మార్చి 5, ప్రభాతవార్త. ః**

నగరంలో వందశాతం చెత్త సేకరణ పకడ్బందిగా నిర్వహించేందుకు ప్రజలు సైతం బాధ్యతగా తమవంతు సహకారం అందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన శానిటేషన్ ఇన్‌సె ్పక్టర్లు కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఇంటింటి చెత్తసేకరణ వాహనాల జీపీఎస్ ట్రాకింగ్ మరమ్మత్తుల అంశాలపై సమీక్షించారు. ఈసందర ్భంగా కమిషనర్ మాట్లా డుతూ నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్దంగా ముందుకు వెళ్తున్నామని ఇందులో ప్రజల సహకారం ఎంతో కీలకం అన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి లోపం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షణ బాధ్యతతో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తిచేశారు. నగరంలోని 489 మైక్రో ప్యాకెట్లు ఉండగా తొలిదశగా 387 మైక్రో ప్యాకెట్ల పరిధిలో గోడలపై పెయింటింగ్ రూపంలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాల రాయించే ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ప్రతి మైక్రో ప్యాకెట్ పరిధిలో ఒకచోట 5ఇన్‌టు 3 సైజులో సంబంధిత ఏరియా శానిటేషన్ వర్కర్, సెక్రెటరీ ఇన్‌స్పెక్టర్ వివరాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వాటిని ప్రజలు తమ ఫోన్‌లో ఫీడ్‌చేసుకొని పారిశుద్ధ్య సమస్యలపై వెంటనే పరిష్కారం పొందగలరన్నారు. కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్యధికారి డా.నాగప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డీఈఈ పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలకు

# పాదయాత్రగా.. కన్నడికుల తాకిడి..!

**: ఆత్మకూరు మీదిగా పాదయాత్రగా తరలి వెళుతున్న భ్రమరాంబికా దేవి భక్తాదులు**

**: పుట్టింటి పట్టు చీర పసుపు కుంకుమలతో ముందుకు కొనసాగుతున్న పాదయాత్ర**

**ఆత్మకూరు మార్చి 3 ప్రభాతవార్త :**



పుట్టింటి ఆడపడుచుకు చీర పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించేందుకు దాదాపు నెలరోజుల పాటు పాదయాత్ర కొనసాగుతోంది శ్రీశైలంలో వెలిసిన భ్రమరాంబికా దేవి ఆశీస్సుల కోసం కన్నడికులు పాదయాత్రగా వేల సంఖ్యలో తరలి వెళ్తారు ఈ నేపథ్యంలోనే శ్రీశైలంలో జరగబోయే ఉగాది బ్రహ్మోత్సవాలకు కన్నడ భక్తాదులు పాదయాత్ర తరలి వెళ్తున్నారు బుధవారం ఆత్మకూరు పట్టణంలో కర్ణాటక రాష్ట్రంలోని రైచూర్ ప్రాంతానికి చెందిన కన్నడికులు భ్రమరాంబిక దేవి భక్తి పాటలతో ఆత్మకూరు మీదుగా పాదయాత్ర తరలి వెళ్తున్నారు సుదూర ప్రాంతాల నుంచి కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల ప్రజలు శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జరగబోయే ఉగాది బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భ్రమరాంబికా దేవి ఆశీస్సుల కోసం వందల కిఖిమీటర్ల దూరం పాదయాత్రగా వెళ్తారు ఆత్మకూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో విడిది కేంద్రంగా ఏర్పాటు చేసుకొని అక్కడినుంచి నల్లమల అడవి ప్రాంతంలో పాదయాత్రగా తరలి వెళ్తారు దాదాపు పది రోజులపాటు కొనసాగే ఈ పాదయాత్రలో కన్నాడిగుల ప్రయాణం వేల సంఖ్యలో తరలి వెళ్ళనున్నారు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి శ్రీశైలం దేవస్థానం పరిధిలో జరిగే బ్రహ్మోత్సవాలను ఉగాది పండుగ రోజు వరకు పెద్ద ఎత్తున నిర్వహించుకుంటారు



# సీఎం సభను.. విజయవంతం చేద్దాం



**డోన్ మార్చి 5 ప్రభాతవార్త :**

ఈనెల తొమ్మిదో తేదీన జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయ వంతం చేద్దామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాయకులు కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ సీఎం సభను విజయవంతం చేయవలసిన బాధ్యత మనం దరిపై ఉందని కార్యకర్తలకు సూచించారు డోను నియోజకవర్గంలోని బేతంచెర్ల ప్యాపిలి డోన్ నుంచి అధిక సంఖ్యలో జనాభా తరలిరావాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి తన అభిమానాన్ని చాటుకోవాలని పేర్కొన్నారు అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డోన్ నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు మండలంలోని ప్రతి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో జనాభాను తరలించేందుకు కృషి చేయాలని సూచించారు సీఎం సభను కొత్త బురుజు గ్రామంలో జరుగుతున్నందువల్ల కొత్త గురించి గ్రామంలో పోలీస్ అధికారులతో రైతులతో సమావేశం నిర్వహించారు సీఎం సభ ఏర్పాట్లు అన్ని పరిశీలించారు సీఎం సభ విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు కోట్ల రాఘవేందర్ రెడ్డి లక్కసాగరం విజయ రెడ్డి ఆర్డిఓ నరసింహులు ఆర్ అండ్ బి డి ఈ శ్రీనివాసులు పంచాయతీ రాజ్ డిఇ గంగాధర్ మండల అధ్యక్షులు దశరథ్ రామ్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు శైలేంద్ర శ్రీనివాస్ యాదవ్ వాల్మీకి సంఘం డైరెక్టర్ వలసల రామకృష్ణ సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీరాములు సీనియర్ టిడిపి నాయకులు దేవర బండ వెంకట నారాయణ గౌడ చంద్ర పల్లి లక్ష్మీనారాయణ యాదవ్ లక్ష్మీనా రాయణ యాదవ్ సీమ సుధాకర్ రెడ్డి గిడ్డ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# భూములు తీసుకున్న సంస్థలు యూనిట్లు ఏర్పాటు చేయాలి

**: మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్ మార్చి 5 ప్రభాతవార్త :**

శాసన మండలిలో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ పరిశ్రమల కోసం భూములు తీసుకున్న సంస్థలు యూనిట్లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బొబ్బిలి అభివృద్ధి కేంద్రంలో 261 పరిశ్రమలకు భూములు కేటాయించగా, 218 యూనిట్లు అమల్లో ఉన్నాయని చెప్పారు. ఎస్.కోట మండలంలో జిందాల్ సంస్థకు ఇచ్చిన భూముల్లో పరిశ్రమల పార్కు అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. పరిశ్రమల కోసం కేటాయించిన భూముల్లో ప్రాజెక్టులు ప్రారంభించకపోతే వాటిని రద్దు చేసి ఇతరులకు కేటాయిస్తామని, రైతులకు భూములు తిరిగి ఇవ్వడం సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు.

# డోన్ లో రైతు బజార్‌కు సిద్ధం చేయండి

**: జిల్లా మార్కెట్ యార్డ్ డి ఈ వెంకటరామిరెడ్డి**



**డోన్ మార్చి 5 ప్రభాతవార్త :**

డోన్ పట్టణంలో రైతు బజార్కు ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి చొరవ తో అమోంట్ శాంక్షన్ అయ్యిందని జిల్లా మార్కెట్ యార్డ్ డివిజనల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డి తెలిపారు గురువారం డోన్ పట్టణంలోని మార్కెట్ యార్డును సందర్శించి పలు అభివృద్ధి పనుల గురించి మార్కెట్ యాడ్ సెక్రెటరీ మాధవ్ కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు పట్టణంలో రైతు బజార్ కోసం దాదాపు 30 సెంట్లు స్థలం కేటాయిస్తే అందులో రైతు బజార్ ఏర్పాటు చేసి ప్రజలకు రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు అదేవిధంగా మార్కెట్ యార్డ్ లో ప్రహరీ గోడ ఎత్తు పెంచడానికి పశువుల తొట్లను ఏర్పాటు చేయడానికి షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పరచడానికి కృషి చేయాలని సెక్రటరీ తెలుపగా అందుకు స్పందించిన డి ఈ అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక రాజా నారాయణమూర్తి సెక్రెటరీ మాదావ కృష్ణారెడ్డి మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు

# వార్తా కథనానికి స్పందించిన.. ఎమ్మెల్యే పార్థసారథి

**: వీఆర్వో గోపి, తాసిల్దార్ రమేష్ పై చర్యలు ఎక్కడ ?**

**: జిల్లా కలెక్టర్కు తప్పుడు నివేదిక సమర్పణ ?**



**ఆదోని క్రైమ్ మార్చి 5 ప్రభాతవార్త:**

ఆదోని మండలం మండగిరి పంచాయతీ ఆదోని సర్వే నంబర్ 1621,1622 ఆరకరాల 49 సెంట్లు అనుకుంటున్నారా 367 /1984లో లేఅవుట్ కాబడిన భూమి సర్వే నంబర్ 162 లో 6.49 ఎకరాలు నిబంధనలు ప్రకారం ప్లాట్లుగా వేశా ఇందులో మధ్యతరగతి కుటుంబాలు ప్లాట్లను కొనుగోలు చేశారు ఈ క్రమంలో రెవెన్యూ రికార్డులలో క్లెయిమ్ కానీ విస్తీర్ణం భూమి ఉంటుంది అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా వీఆర్వో గోపి, గతంలో తాసిల్దార్ గా పని చేసినటువంటి రమేష్ వీరిద్దరు సంతకాలతో రికార్డులు లేకున్నప్పటికీ మోటేషన్ చేయించిన ఘనత వీరిద్దరిపై చర్యలకు రంగం సిద్ధం చేశారా? రెవిన్యూ యంత్రాంగం నామం మాత్రపు కంప్యూటర్ ఆపరేటర్ను వీరాంజి సరెండర్ చేసిన అధికారులు ,, వార్త కథనానికి స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అసెంబ్లీ సమావేశాల తర్వాత ఆదోనిలో ఈ లేఅవుట్ స్థలాన్ని సైతం సందర్శిస్తానని తెలిపారు మరో కోణంలో వార్త ఇన్వెస్టిగేషన్లో మాకు దొరికిన కీలకమైన పేపర్ తాసిల్దార్ సంతకం చేసినటువంటి మరియు వీఆర్వో సంతకం చేసినటువంటి పేపర్ కీలక ఆధారం అయినప్పటికీ వీరి పై చర్యలు తీసుకుంటారో లేదో ఉన్నత అధికారులు వేచి చూడాలి

# పార్లమెంట్ స్థాయి కమిటీల ఏర్పాటు పై మంగళగిరిలో కీలక సమావేశం



**కర్నూలు హాస్పిటల్ మార్చి 5 ప్రభాతవార్త :**

ఈరోజు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంట్ అనుబంధ కమిటీల ఏర్పాటుపై కీలక సమావేశం జరిగింది. జోనల్-5 సమన్వయకర్త బీద రవి చంద్ర, కార్యక్రమ కమిటీ బాధ్యులు రాంబాబు, కర్నూలు పార్లమెంట్ సమన్వయ కర్త వీరయ్య చౌదరి సూచనల మేరకు కర్నూలు జిల్లా నాయకులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్, పత్తికొండ శాసన సభ్యుడు కేఈ శ్యాం బాబు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఆదోని నియోజకవర్గ బాధ్యులు మీనాక్షి నాయుడు, మంత్రాలయం నియోజకవర్గ బాధ్యులు రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు నియోజకవర్గ బాధ్యురాలు వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు. పార్లమెంట్ స్థాయి కమిటీలను బలోపేతం చేసి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత శక్తివంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కర్నూలు జిల్లాలో పార్టీ బలోపేతానికి సమన్వయంతో ముందుకు సాగాలని నేతలు అభిప్రాయపడ్డారు.

# టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**: మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు**

**: ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు**

**: అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు**



**కర్నూలు, మార్చి 05, ప్రభాతవార్త :**

ఈ నెల 16 నుండి ఏప్రిల్ 1 వరకు జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకు రాకూడదని స్పష్టం చేశారు. గదుల్లో పాత సామగ్రి లేకుండా శుభ్రంగా ఉంచాలని, విశాలంగా గాలి, వెలుతురు ఉండేలా చూడాలని చెప్పారు. విద్యార్థులు కింద కూర్చునే పరిస్థితి లేకుండా అన్ని కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని డిఈఓను ఆదేశించారు. గదుల బయట హాల్ టికెట్ నంబర్లు స్పష్టంగా పెద్ద అక్షరాలతో ప్రదర్శించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్ తనిఖీల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సెక్షన్ 144 అమలు చేయాలని, కేంద్రాల నుంచి 100 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ షాపులను మూసివేయాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లను పోస్టాఫీసుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. డిఈఓ సుధాకర్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్ కింద 33,796 మంది, ప్రైవేట్ కింద 1,975 మంది విద్యార్థులు కలిపి మొత్తం 35,771 మంది హాజరు కానున్నారని తెలిపారు. జిల్లాలో 160 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, వాటిలో 8 కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించినట్లు వివరించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, డీపీఓ భాస్కర్, డీటీసీ శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకాపారులకు.. తీవ్ర విషాదం..!



**తొక్కిస లాటలో 80 గొర్రెలు మృతి**

**బనగానపల్లె మార్చి 5 ప్రభాతవార్త:**

నీటికోసం చెరువు లో దిగిన గొర్రెలు ఒకదానిపై ఒకటి పడి 80 గొర్రెలు మృత్యు వాత పడ్డాయి. దింతో గొర్రెల కాపారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఈ విషాద సంఘటన బనగానపల్లె మండల పరిధిలోని చెరువు పల్లె గ్రామ చెరువు లో గురువారం చోటు చేసుకుంది. బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు బక్కనగేష్, పర్లపాటి శేఖర్ మల్లికార్జున ఆంజనేయులు గొర్రెలను నందవరం గ్రామంలో మేత కోసం తరలిస్తుండగా చెరుపల్లె గ్రామం వద్ద గుంతలో నీళ్ల త్రాగడానికి వెళ్లిన గొర్రెలు ఒకదానిపై ఒకటి పడి 80 గొర్రెలు మృతి చెందాయి. పొట్ట చేత పట్టుకుని గ్రామంగాని గ్రామానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్న గొర్రెల కాపరులను జిల్లా కలెక్టర్ ఒక విపత్తుగా గుర్తించి వారిని ఆదుకోవాలని అలాగే ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. అలాగే గొర్రెలు 80 మరణించినందుకు ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కురువ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె సతీష్ కుమార్ ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కే. రంగస్వామి డిమాండ్ చేశారు. ఒక్కొక్క గొర్రెకు 25000 ప్రకారం గా 20 లక్షలు రూపాయలు నష్ట పరిహారం చెల్లించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు

# ఘనంగా రతీ మన్మథుల రథోత్సవం

**– వివిధ వేషధారణలు వేసి మొక్కులు చెల్లించుకున్న పురుషులు**



**ఆదోనిటౌన్, మార్చి 05, ప్రభాతవార్త;**

మండలంలోని సంతెకూడ్లూరు గ్రామలో వెలిసిన రతీ మన్మథుల మహా రథోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి కుంభాలు, కలశాలతో ప్రదర్శనగా వచ్చి మొక్కులను తీర్చుకున్నారు. గతేడాది మొక్కుకున్న మొక్కులు తీరినవారు స్వామివారికి ఇచ్చిన మాట మేరకు ఆడవేషంలో పురుషులు మారి చీరకట్టి ఆలయానికి వెళ్లి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తుల జైజై ధ్వనుల మధ్య రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిగింది.



# నల్లమలలో భారీ.. అగ్నిప్రమాదం..!

**: మంటలు ఆర్పేందుకు అటవీశాఖ యత్నం**

**: మంటల్లో కాలిపోయిన ప్రొటెక్షన్ వాచర్ల వాహనాలు..**

**ఆత్మకూరు మార్చి5 ప్రభాతవార్త :**



నల్లమల అడవులోని నాగార్జునసాగర్ శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యం ఆత్మకూరు డివిజన్ పరిధిలో గురువారం భారీ అగ్నిప్రమాద ఘటన చోటు చేసుకుంది. ఉగాది పర్వదినంగా సందర్భంగా వెదురు సేకరణ మరియు తేనె సేకరణ కోసం చెంచులు ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చని ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ బుధవారం విలేకరులకు తెలిపారు. శ్రీశైలం రేంజ్ పరిధిలోని పెద్ద చెరువు మరియు పరిసర ప్రాంతాల్లో చెంచులు అడవికి నిప్పు పెట్టినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రొటెక్షన్ వాచర్ల వాహనాలు కూడా కాలిపోయినట్లు డిడి విఘ్నేష్ అప్పావ్ తెలిపారు. నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అడవికి నిప్పు పెట్టడంతో భారీ వన్యప్రాణి ప్రమాదం జరిగింద లేక కేవలం చెట్లు గడ్డి కాలిపోయిన అనే విషయాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు నల్లమల్ల పెద్దపులుల అభయ అరణ్యంలో అగ్ని ప్రమాదాలపై ప్రజలు పాదయాత్రకులు చెంచు గిరిజనులు అడవిలో నివసించే వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని మీడియా ముఖంగా తెలియజేశారు ఒక చిన్న అగ్గిపుల్లతో భారీ అగ్ని ప్రమాదం జరగడం ఆ ప్రమాదంలో ఎంతో నష్టం వాటిల్లింది అనే విషయాలను ప్రజలు గుర్తుంచుకోవాలని తెలియజేశారు అడవికి నిప్పు పెడితే మానవాళికే పెను ప్రమాదంగా మారుతుందని తెలిపారు భారీ అగ్ని ప్రమాదాల మంటలను అదుపు చేసేందుకు ప్రొటెక్షన్ వాచర్ల కృషి అభినందనీయమని



# సైన్స్‌పైన విద్యార్థులు ఆశక్తిని పెంపొందించుకోవాలి

-సైన్స్ అంటూ ప్రయోగపూర్వకంగా నిరూపితమైనది - మండల విద్యాశాఖాధికారి సుభాన్




**పగిడ్యాల, మార్చి 5,ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ పైన ఆశక్తిని పెంపొందించుకోవాలనీ ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. విజ్ఞాన వారోత్స వాలలో భాగంగా స్థానిక జెడ్పీపాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ గురువారం ఎంఈఓ ప్రారంభించారు. విద్యార్థుల చేత తయారు చేయబడిన సైన్స్ నమూ నాలు వర్కింగ్ మోడల్స్ మొదలగునవి ఆయా పాఠశాలలో ఎంపికైన ఉత్తమ ప్రదర్శనలు జిల్లా స్థాయి ఎంపికకు ప్రదర్శనలో పెట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ విద్యార్థులు భవిషత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి చక్కటి అవకాశంఅన్నారు. మనిషి మెదడుకు ఏది సమానం కాదనీ, శాస్త్రవేత్తలు ప్రయోగం ద్వారా కనిపెట్టా రన్నారు. సైన్స్ పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కేంద్ర ,రాష్ట్రప్రభుత్వాలు విద్యపై సాంకేతిక రంగాలపై అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్స హిస్తుఅర్థికంగా ప్రోత్స హించడం అభినంద నీయమన్నారు. హెచ్ఎం మధుసూధన్‌రావు మాట్లాడుతూ సైన్స్ అంటూ ప్రయోగపూర్వకంగా నిరూపితమైనదన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో చంద్రయాన్ -3, పెరిస్కోప్, హౌడ్రో ఫవర్ ప్ల్యాన్ట్, జెడ్పీపాఠశాల, కస్తూర్బా, లక్ష్మాపురం ఉర్దూ, తెలుగు మీడియం విద్యార్థులు పాల్గొన్నారు.

**మండల స్థాయిలో విజేతల వివరాలు : పోస్టర్ ప్రజంటేషన్ :** యం.జహానావి 8వతరగతి కేజీబివి పగిడ్యాల, క్విజ్ పోటీలో యం.జైష్ణవి 8వ తరగతి కేజీబివి పగిడ్యాల, యం. గీతమ్మ 7వ తరగతి కేజీబివి పగిడ్యాల, డెబిట్ క్యాపిటేషన్‌లో అబ్‌తల్‌హా సిద్ధిక్ 8వ తరగతి ఎంపియూపి స్కూల్ లక్ష్మాపురం, సెమినార్, సైన్స్ : సుల్ఫా 6వతరగతి ఎంపియూపి స్కూల్ లక్ష్మాపురం, ఫ్యాన్సీ డ్రస్ : ఊహ 8వ తరగతి కేజీబివి పగిడ్యాల, టీచర్ల విభాగంలో విజేతల వివరాలు :



క్విజ్ పోటీలో యం. హసినాభి కేజీబివి, యం.రేణుక కేజీబివి, డెబిట్ కాంపిటేషన్‌లో : ఫర్జాన ఫర్వీన, యంపియూపిఎస్ లక్ష్మాపురం, సెమినార్, సైన్స్‌లో : ఎస్ జిప్సానా , ఎంపియూపిఎస్ తెలుగు లక్ష్మాపురం, ఫ్యాన్సీడ్రస్ లో: శశిరేఖ జెడ్పీపాఠశాల పగిడ్యాల, రఫి జెడ్పీపాఠశాల పగిడ్యాల మండల స్థాయిలో నిర్వహించిన విజ్ఞాన వారోత్స వాలలో విజేతలుగా నిలిచారనీ ఎంఈఓ పి.సుభాన్ తెలిపారు.

## బాధ్యతగల మంచిపౌరులుగా ఎదిగి విద్యతో పాటు.. మంచి నైతిక విలువలు అలవర్చుకోవాలి..!



**నంద్యాల, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధిః** బాధ్యతగల మంచి పౌరులుగా ఎదిగి విద్యతో పాటు మంచి నైతిక విలువలు అలవర్చుకోవాలని శక్తిటీమ్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం సైబర్ నేరాలు, అన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం జావలి టీమ్ సిబ్బంది జిల్లా కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద గల చిన్మయ మిషన్ విద్యాలయ హైస్కూల్ నందు విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూల్స్, కళాశాలల్లో మహిళలపై నేరాలు, బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఈవ్‌టీజింగ్‌పై నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో జరిగే సైబర్ నేరాల క్రైమ్ నేరాల గురించి వివరించి ఏవరైనా సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్‌చేసి తక్షణ సహాయం పొందవచ్చన్నారు. చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించి వాటికి సంబంధించిన టోల్‌ఫ్రీ నం.1098 గురించి వివరించారు. జిల్లాలో గల వన్‌స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తిటీమ్‌ల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన 112/100 గురించి తెలిపి మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. బాలికలు అన్నిరంగాల్లో రాణించగల సామార్థ్యం గలవారని ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఏవైనా అనుమానస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

## ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో విఫలమైన అధికారులు




**పత్తికొండ,మార్చి 5,ప్రభాతవార్త :** మండలంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడంలో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కూలీల సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జి రామన్ పథకం అప్డేట్ చేస్తున్నామని సాకులు చెబుతు పనులు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని, కూలీలకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో 20 రకాల పనులను కల్పించామని చెబుతున్నారే తప్ప అవి అమలు కావడంలేదని కూలీలు వాపోతున్నారు. ఉపాధి పనుల నిధులను ఫారెస్టు డిపార్ట్మెంట్, పి.ఆర్. కన్వర్షన్ చేయడం వలన వాళ్ల పనులు పూర్తి అయిపోయే వరకు ఉపాది కూలీలకు పనులు కల్పించలేమని అధికారులు చేతులెత్తుతున్నారని, వివిధ డిపార్ట్మెంట్‌లకు వర్కులు కన్వెన్షన్ చేయడం వల్ల కూలీలకు పనులు చూపించలేక పోతున్నారు. జీవీ రామన్ కొత్త యాప్ అప్డేట్ చేసేంత వరకు పనులు కల్పించ లేమని అధికారులు చెప్పడం దారుణమని కూలీలు వాపోతున్నారు. 125 రోజులు పని కల్పిస్తామని చెబుతున్న ప్రకటనలు ప్రకటనలుగానే మిగిలిపోయాయన్నారు. ఉపాది నిధులను ఇతర డిపార్ట్‌మెంటులకు బదలాయించడంతో ఉపాది కూలీలకు పనులు లేక ఆ నిధులు ధుర్వినియోగం అవుతున్నాయని వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు.ఇప్పటికైన అధికారులు స్పందించి వలసలను ఆపేందుకు చర్యలు తీసుకొని ఉపాది పనులు చూపాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## పని హక్కును పొందడంలో సహకరిస్తామని ఉపాధి సిబ్బంది ప్రతిజ్ఞ



**నందికొట్కూరు,మార్చి 5,ప్రభాతవార్త:** శ్రామికులకు సరి అయిన సమయంలో పని కల్పిస్తామని వేతనాలు అంధించడంలో, 125 రోజులు పని హక్కును పొందడంతో పూర్తిగా సహకరిస్తామని ఉపాది హామీ సిబ్బంది ప్రతిజ్ఞ చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం రెండవ కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణకొట్కూరు, శాతనకోట, మల్యాల గ్రామాల్లో ఉపాధి పథకం పేరు మార్పుపై ప్రజలలో ఉన్న అపోహాలను తొలగించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా అధికారులు తెలిపారు. ఏపిఓ అలివేలు మంగమ్మ మాట్లాడుతు ఆరు వారాల పాటు ప్రజలలో అవగాహన సదస్సులు జరిపి అవగాహన కల్పిస్తామన్నారు. మూడవ వారంలో ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో రచ్చబంద ఏర్పాటు చేసి గ్రామ సభ ద్వారా పెద్దలు, ప్రజలు,రైతులతో చర్చిస్తారని, 4వ వారం గ్రామ సర్పంచ్ స్వయం సహాయక సంఘ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధి పథక శ్రామికులు సిబ్బంది ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లుగా, అలాగే 5వ వారంలో మండల స్థాయిలో ఎంపిపి,జడ్పీటిసి, సర్పంచులు మరియు ప్రజాప్రతినిధులకు నూతన చట్టంపై అవగాహన, 6వ వారంలో ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలు పూర్తి చేసిన కుటుంబాలకు సన్మానించడం జరుగుతుందని ఏపిఓ తెలిపారు. టిఏ, ఎఫ్ఎ, శ్రామికులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




**నందికొట్కూరు,మార్చి5,ప్రభాతవార్త:** నందికొట్కూరు పట్టణంలో ఏప్రిల్ 6నుండి 7వ తేదీ వరకు జరిగే ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.మునియప్ప, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక బసిరెడ్డి జూనియర్ కళాశాల భవనంలో మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం జిల్లా అధ్యక్ష కార్యదర్శిల రఘురాంమూర్తి, సుంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అసంఘిటిత కార్మీకులు ఆటో అమాలి,కార్మీకులకు సంక్షేమ బోర్డు ఏర్పాలుచేసి 50 సంవత్సరాలు దాటిన వారికి సామాజిక ఫించన్ ఎనిమిది వేలు ఇవ్వాలన్నారు. మహిళా కార్మీకులైన అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన పథకం కార్మీకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమావేతనం రూ.26 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కార్మీక వర్గ హక్కుల కోసం వాటి రక్షణకై భవిషత్తు ఉద్యమ పోరాట వేదికగా నందికొట్కూరులో జరిగే మహాసభలను అత్యధికంగా కార్మీకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు జులేఖ వేదవతమ్మ, రమేష్, పట్టణ సిపిఐ కార్యదర్శి శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత వైజ్ఞానిక వేత్తలు



**పత్తికొండ,మార్చి 5,ప్రభాతవార్త:** జిల్లా విద్యావాఖ అధికారి సుదాకర్ ఆదేవాల మేరకు మండలంలో ఎంఈవో-2 గాజుల రమేష్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ భ్రమరాంభిక ఆధ్వర్యలంఓ మండల స్తాయి విజ్ఞాన వారోత్స వాలు కార్యక్రమం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన వారోత్స వాలలో బాగంగా 3 నుండి 5వ తరగతి జూనియర్స్, 6 నుండి 8వ తరగతి సీనియర్స్ విభాగాలుగా వైజ్ఞానిక పోస్టర్ ప్రదర్శన, క్విజ్ పోటీలు, శాస్త్రవేత్తల వేషధారణ, నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగం అనే నాలుగు భాగాలుగా విభజించి నిర్వహిం చారు. శాస్త్రవేత్తల వేషాధారణ అంశంలో భాగంగా పట్టణంలోని రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి డి.ఉదయ్ అనే విద్యార్థి మండల స్తాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. అలాగే వివిధ విభాగాలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటిన విద్యార్థులను అధికారులు అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బుడగ జంగాల పిల్లలు నాడు భిక్షాటన నేడు ప్రతిభావంతులు




**నంద్యాల హాస్పటల్,మార్చి 5, ప్రభాతవార్త:** నాడు విద్యకు దూరమై భిక్షాటన చేసుకుంటున్న చిన్నారులు నేడు తమ ప్రతిభా నైపుణ్యంతో తమ మేధస్సుకు పదును పెడుతు సైంటిస్టులా(ప్రతిభావంతులు)గా తమ ప్రతిభను చాటుతున్నారు. పట్టణంలోని వైయస్సార్ నగర్‌లోని నేతాజి సుభాష్ చంద్రబోస్ అవసియా విద్యాలయ హాస్టల్ నందు విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ ఫెయిర్ దినోత్సవం సందర్భంగా ఎన్.ఎస్.సి.బి.ఏ.వి నందు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ (వైజ్ఞానిక ప్రదర్శన) లో అవసియా విద్యాలయ హాస్టల్ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా కొత్త పరికరాలకు రూపకల్పన చేస్తూ వాటి విధి విధానాలను సైన్స్ ఫెయిర్‌లో తాము తయారు చేసి వాటిని వివరించడంతో తమ ప్రతిభను చాటుకున్నారు. బుడగ జంగాల చిన్నారులు ఎందులోను తీసిపోరని అన్ని రంగాలలో రాణిస్తారని హాస్టల్ నిర్వాహాడు గడ్డం సుబ్బరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ నాగలక్ష్మి, టీచర్లు సౌజన్య, రాధా, లక్ష్మిదేవి, పాల్గొన్నారు.

## అడబిడ్డల రక్షణే ప్రథమ కర్తవ్యంగా.. వారి ఆత్మగౌరవానికి అండగా నిలుద్దాం..!




**నంద్యాల, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధిః** అంతర్జాతీయ మహిళా దినోత్స వంలో భాగంగా నంద్యాల పట్టణం ఎస్వి ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా చైతన్యానికి 2కే వాకధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎస్పీ ఎం జావలి జెండా ఊపి కార్యక్రమాని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎం జా వలి మాట్లాడుతూ అడబిడ్డల రక్షణే ప్రథమ కర్తవ్యంగా, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచేందుకు సమాజంలో మహిళా సాధికారత భద్రత సమానత్వం, మరియు నాయకత్వ స్ఫూర్తిని ప్రోత్స హించడానికి వాకధాన్ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ2కే వాకధాన్ పద్మావతి నగర్ అర్ఛీ నుండి మున్సి పల్ కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. ఈకార యక్రమంలో ఎస్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, ఎన్‌సీసీ విద్యార్థులు, కళాశాల విద్యార్థినిలు మహిళా శక్తిని చాటిచెప్పె శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే క్షయవ్యాధి నివారణ సాధ్యం



**కొత్తపల్లె, మార్చి 5, ప్రభాతవార్తః** క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని అవగాహనతో క్షయవ్యాధి నివారణ సాధ్యమని వైద్యాధికారి నాగయ్య అన్నారు. ఆమె గురువరం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో టీబీ సూపర్‌వైజర్ చెరకు రవికుమార్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ క్షయ రహిత సమాజాన్ని నిర్మించడం ప్రతిఒక్కరు బాధ్యత అన్నారు. 15 రోజుల నుండి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గిపోవడం ఉన్నప్పుడు దగ్గరలో ఉన్న ఆరోగ్యకేంద్రాల్లో సంబంధిత పరీక్షలు చేయించు కోవాలన్నారు. ప్రభుత్వం ఈ వ్యాధి నివారణకు ఆత్మకూరు కేంద్రం నందు ట్రూనాట్ పరికరంలో ఉచిత గల్ల నమూన పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పి శాంతి, హెల్త్ అసిస్టెంట్ త్రివేణి, విమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలను సరైన సమయయంలో విత్తుకోవాలి



**కొత్తపల్లె, మార్చి 5, ప్రభాతవార్తః** రైతులు పంటలను సరైన సమయంలో విత్తుకోవాలని అలా విత్తుకోవడం వల్ల అధికదిగుబడిని పొంది, తెగుళ్ల నివారించవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం నంద్యాల శాస్త్ర వేత్తలు డా.మంజునాథ్, డా.నీలిమా, డా.చైతన్యలు అన్నారు. వారు గురువారం మండల కేంద్రం కొత్తపల్లిలో మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం ఆధ్వర్యంలో అఖిల భారత శనగ పరిశోదన సమన్వయ పథకం రైతు శిక్షణ కార్యక్రమం, గిరిజన ఉపప్రణాళిక క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు శనగ పంట అధిక దిగుబడుల కోసం నంద్యాల గ్రామ 776 విత్తనాలను సరైన సమయంలో విత్తుకోవాలన్నారు. పంటను విత్తుకున్న సమయంలో విత్తనశుద్ది తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ట్రైకోడెర్మావిరిని నేలలోనే వేసుకోవడం వల్ల నేల ద్వారా సంక్రమించే తెగుళ్ళను నివారించవచ్చన్నారు. రైతులు మేలైన రకాలను ఎంచుకోవాలని శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు రైతులకు అనుగుణంగా కొత్త రకాలను రైతులకు అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నాగంపల్లి సొసైటి చైర్మన నాగేశ్వర్‌రావు యాదవ్, నారాయణ, గిరిజన రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వరం ప్రధానమంత్రి సురక్ష భీమా



**కొత్తపల్లె, మార్చి 5, ప్రభాతవార్త.ః** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి సురక్షభీమా పేదలకు, రైతన్నలకు వరం లాంటిందని ఎల్ఎఫ్‌సి మీటింగ్ కోఆర్డినేటర్ విజయ్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆత్మకూరు బ్రాంచ్ సూపర్‌వైజర్ సాయికుమార్ అన్నారు. వారు గురువారం మండల పరిధిలోని గుమ్మడాపురంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కర్నూలు వారి సౌజన్యంతో నాగంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘం చైర్మన్ నాగేశ్వర్‌యాదవ్ ఆధ్వర్యంలో సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ 18 నుంచి 70 సంవత్సరాల వయసు గల వారు ప్రతిఒక్కరు అర్హులన్నారు. 18 నుంచి 50 సంవత్సరాల గల వారు జీవనజ్యోతి పథకానికి అర్హులవుతారన్నారు. ఈపథకంలో సహజ మరణానికి రూ.2 లక్షల భీమా లభిస్తుందన్నారు. అత్యంత తక్కువ ఖర్చుతో కూడిన ప్రమాద భీమా పథకం. ఇది ప్రమాదవశాత్తు మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు ఆర్థికభద్రతను కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సహకార సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆపాస్ ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు

**కర్నూలు విద్య, మార్చి 5, ప్రభాతవార్త.ః** జిల్లా అపాస్ ఇంటర్మీడియెట్ పబ్లిక్‌పరీక్షలు మార్చి-2026 పరీక్షలకు గాను రెండవ రోజు గురువారం జిల్లా నుండి అపాస్ ఇంటర్ హింది, తెలుగు మరియు ఉర్దు పరీక్షకు మొత్తం 889 మంది విద్యార్థిని విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 810 మంది పరీక్షకు హాజరవగా 79 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 6 మంది సిట్టింగ్ సా ్క్వడ్‌లు, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్ సుధాకర్ తెలిపారు.

## మాధవరెడ్డి మృతి రైతులకు తీరనిలోటు



**మహానంది, మార్చి 5, ప్రభాతవార్త.ః** మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన మాధవరెడ్డి మృతి తోటి రైతులకు తీరని లోటని స్థానిక మరియు మండల రైతులు తెలిపారు. బుధవారం రాత్రి గాజులపల్లి సమీన మదిన రైస్ మిల్లు వద్ద ఒంగోలు హైవే రహదారి యాక్సిడెంట్‌లో రైతు మాధవరెడ్డి మృతిచెందిన విషయం తెలిసిందే. రైతులు, అధికారులు ఓ మంచి రైతును కోల్పోయామని వ్యవసాయంలో నూతన పద్దతులు పాటించే మొట్టమొదటి రైతు పేర్కొన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందనే నినాదంతో రైతులకు నూతన పద్దతులను అవలంబిస్తు అందరికి సూచనలు చేస్తు ఉండేవారని రైతులు తెలిపారు. ఏది ఏమైనా ఓ మంచి రైతును కోలో ్పయామని తోటి రైతులు మండల వ్యవసాయ అధికారులు తెలుపుతూ ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని కొనియాడారు.

## దేశాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కర్నూలు విద్య, మార్చి 5, ప్రభాతవార్త.ః** నేటి యువ భారత్ దేశాభివృద్ధిని సాధించడంలో మహిళలదే కీలకపాత్రగా పేర్కొంటూ విద్యా వైద్య మరియు సాంకేతిక రంగాల్లో వారు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని క్లస్టర్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్‌పేర్కొన్నారు. 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బేటి బచావో, బేటి పడావో వాకధాన్ మరియు బాల్యవివాహాల నిర్మూలన కొరకు సంతకం సేకరణను విద్యార్థినిలు నిర్వహించారు. డా.జి శ్రీనివాస్ ప్రారంభించగా మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త మరియు డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ హెచ్ అక్తర్ బాను ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయమైన మరియు ప్రగతిశీల సమాజాన్ని నిర్మించడానికి బాలికలకు విద్య మరియు సాధికారత చాల అవసరమని వారు నొక్కిచెప్పారు. మహిళా సాధికారత సమన్వయకర్త డా,హెచ్ అక్తర్‌బాను తమ సందేశంలో మహిళలు మరియు బాలికలు తమ హక్కులు సమన్యాయం, సమాన అవకాశాల కోసం నిరంతరం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్‌లు డాక్టర్ నాగరాజుశెట్టి, డా.మహమ్మద్ వాయిజ్, అధ్యాపకులు డా.ఫమిదా బేగం, డా.షానవాజ్ బేగం, డా.స్వప్న, డా.ఎం నాగ అరుణ్, డా.సవిత, డా.అరుణ, పార్వతీ, శ్రీమతి ముంతాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపద ఎక్కడున్నా.. నేనుంటా..!

- పేదల అపన్నహస్తం తాటికొండ బుగ్గరాముడు



**బండిఆత్మకూరు, మార్చి 5, ప్రభాతవార్త.ః** మండల పరిధిలోని బరకల కాలనీకి చెందిన పేద బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తెలుగుదేశం నాయకులు తాటికొండ బుగ్గరాముడు పేదల అపన్నహస్తంగా అందరికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తు నేనున్నానంటూ భరోసా కల్పిస్తు మానవత్వం చాటుకుంటున్నారు. ఎక్కడ ఏ అపద జరిగినా ఏ పేద ఇంట్లో వివాహారం జరిగినా ఏవరైనా వైద్యఖర్చుల నిమిత్తం బాధపడుతున్నా వారికి ఆర్థికంగా చేయూత నిస్తు తోడ్పడుతున్నారు. ఈమేరకు ఇటీవల బండిఆత్మకూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో భారీగా జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన పాడిరైతు మాబు సాహెబ్‌కు రూ.20 వేలు ఆర్థికసాయం అందించి అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో తాను సంపాదించిన సంపాదనలో కొంత పేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఒకవైపు పార్టీకి సేవ చేస్తు మరో వైపు పేదలకు చేయూత అందిస్తు మండలంలో అందరి మన్ననలు పొందుతున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక



**రుద్రవరం, మార్చి 5, ప్రభాతవార్త.ః** ఈనెల 1వ తేది ఆళ్లగడ్డలోని ఎద్దుల పాపమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం విద్యార్థులు సంతోష్, దుర్గా, రామసాయి ఉత్త ప్రతిభ కనబరిచి రా ష్ట్రస్థాయిపోటీలకు ఎంపిక య్యారని పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్ రావు గురువారం తెలిపారు. ఈసందర ్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈనెల 7, 8 తేదిల్లో ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. అలాగే మా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికకావాలని ఆకాక్షిస్తున్నామన్నారు. రాష్ట్రసా ్థయికి ఎంపికయ్యేలా శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## ఓటరు లిస్టు అన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయండి

- డిప్యూటి ఎంపీడీవో ప్రసాద్‌రెడ్డి



**రుద్రవరం, మార్చి 5, ప్రభాతవార్తః** మండలంలోని 21 పంచాయితీలకు సంబంధించిన ఓటరు లిస్టులను అన్‌లైన్‌లో పొందుపరచాల్సిందిగా పంచాయితీ కార్యదరు ్శలు డిప్యూటి ఎంపీడివో గురువారం సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు గ్రామ పంచాయితీ ఎన్నికలకు దృష్టిలో వుంచుకొని పకడ ్బందిగా అయా గ్రామ పంచాయితీలో వున్న ఓటర్లను గురి ్తంచి అన్‌లైన్‌లో నమోదుచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అయాగ్రామ పంచాయితీ కార్యదర్శులున్నారు.

## నువ్వుల పంటలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు



**రుద్రవరం, మార్చి 5, ప్రభాతవార్తః** నువ్వుల పంటలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో సుమతి అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని తిమ్మన్నపల్లి గ్రామంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద నువ్వుల పంటలో దిగుబడి పెంచడానికి ఏరువాక కేంద్రం కర్నూలు కో ఆర్డినేటర్ డా.సుజాతమ్మ, శాస్తవేత్త డా.సతీష్‌ల ఆధ్వర్యంలో 30 మంది రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నువ్వుల పంటలో సాగు మెలకువలతో పాటు వరి మొక్కజొన్నపై వచ్చు తెగుళ్లు మరియు కీటకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సంచాలకులు జయకృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులు



**చాగలమర్రి, మార్చి 5, ప్రభాతవార్తః** స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌సిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం జీవయ్య తెలిపారు. గురువారం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబరులో జరిగిన పరీక్షల్లో పాఠశాలలో చదివే గౌతమ్, లక్ష్మీదీపిక, హార్ష, బాబాషాహిద్, అక్షర ప్రియ, కల్యాణినిలు ప్రతిభ చూపి ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అందుకు కృషిచేసిన ఉపాధ్యాయుడు రవిప్రకాష్‌రెడ్డిలను హెచ్ఎం జీవయ్య, ఐడికే శాస్త్రీ, ఇతర ఉపాధ్యాయులు అభినందిస్తు గణిత ఉపాధ్యాయుడు రవిప్రకాష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# శ్రాసీయ సాగు పద్ధతులతో ఆముదం పంటలో లాభాలు పొందవచ్చు..

: అధిక సాంద్రత ఆముదం పంటపై క్షేత్ర దినోత్సవం.. : జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి..




**కోసిగి, మార్చి 5, ప్రభాతవార్త :** రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు అనుసరిస్తే ఆముదం పంటలో మంచి లాభాలు పొందవచ్చని, దీంతో ఎకరాకు 12 క్వింటాళ్లదిగుబడిని సాధించడం సులభతరమవుతుందని జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి అన్నారు..గురువారం మండల పరిధిలోనికామన్‌దొడ్డి పొలాలల్లో మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో అధిక సాంద్రత ఆముదం పంటలో అనే అంశంపై క్షేత్రస్థాయిలో దినోత్సవంను నిర్వహించారు.. ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిదిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంఅలాగే భారత నూనెగింజల పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ సంయుక్త భాగస్వామ్యంతో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక పథకం కింద ఈ క్షేత్ర దినోత్సవం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మిరైతులతో చర్చించారు..కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ నూనెల మిషన్ పథకం ద్వారా దేశంలో నూనెగింజల పంటలఉత్పత్తి పెంపెకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు..ఈ పథకం ద్వారా అధిక దిగుబడి రకాలు, శాస్త్రీయ సాగు పద్ధతులు, పంటవిస్తీర్ణం పెంపు ద్వారా రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నటు వివరించారు..అందుకే రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..అనంతరం కోసిగి వ్యవసాయాధికారి వరప్రసాద్ మాట్లాడుతూ తక్కువ నీటి వినియోగంతో ఆముదం, కుసుమ, నువ్వుల పంటలను సాగు చేయడం వలన తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం పొందవచ్చన్నారు.. ముఖ్యంగా నూనెగింజల రైతులకు సబ్సిడిపై అందించే కార్యక్రమాలు కోసిగి మండలంలో నిర్వహించాలని సంస్థ వారిని కోరారు..అనంతరం ఎస్సీ, ఎస్టీ పథకం కింద రైతులకు టార్పాలిన్లు, స్ప్రేయర్లుపంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్సిట్యూట్ ఆయిల సీడ్ రీసర్చ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మమ్మ, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్ర చౌదరి, డాక్టర్ రమ్య, ఏడిఏ బాలవర్ధిరాజు, తదితరులు పాల్గొన్నారు..

## మండల స్థాయిలో సైన్స్ వారోత్సవాలు..

: జిల్లా స్థాయి పోటీలకు కల్లూరు మండల విద్యార్థుల ఎంపిక



**కర్నూలు అర్బన్, మార్చి 5, ప్రభాతవార్త :** కల్లూరు మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ వారోత్సవాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండల స్థాయి సైన్స్ వారోత్స వాలను మండల విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాసులు మరియు జీ. వనజ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రేపు ఉదయం 9 గంటలకు సిల్వర్ జూబ్లీ కాలేజ్ ఐఏఎస్సి కాలేజీలో నిర్వహించనున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో పాల్గొననున్నారు. ఈ పోటీల్లో జూనియర్ విభాగంలో 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, సీనియర్ విభాగంలో 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొననున్నారు. జిల్లా స్థాయిలో జరిగే ఈ వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యాశాఖ అధికారులు ఆకాంక్షించారు.

## పాలు మరియు తాగునీటి నాణ్యతపై అవగాహన సదస్సు



**కర్నూలు అర్బన్, మార్చి 5, ప్రభాతవార్త :** కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ లో ఆహార భద్రతా విభాగం అధికారులు కే కూర్మా నాయకులు, రాజగోపాలరావు ఆధ్వర్యంలో పాలు మరియు తాగునీటి నాణ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, ఆర్ఎం మరియు వినియోగదారుల సంఘం జిల్లా కార్యదర్శి, విజిలెన్స్ కమిటీ సభ్యులు శివమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల కల్తీని ఎలా గుర్తించాలో ప్రయాణికులకు వివరించారు. తాగునీటి నాణ్యతపై (ఆర్వో వాటర్) ప్రత్యేక శ్రద్ధ వహించారు. నీటిలోని టిడిఎస్ మీటర్ తో నీటి విలువలు 70 వరకు ఉండేలా చూసుకోవాలని, ఇది మానవ వినియోగానికి సురక్షితమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రయాణికులకు స్వచ్ఛమైన ఆహారం మరియు సురక్షితమైన తాగునీరు అందేలా చూడటమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.

## స్కాలర్షిప్ పరీక్షలో నందవరం విద్యార్థుల ప్రతిభ



**బనగానపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:** 2025 డిసెంబర్ నెలలో జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష లో నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరచి స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గురువారం తెలిపారు. వీరిలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులు జె. లక్ష్మీ మానస ఎం యాస్మిన్ ఎన్. చెన్నకేశవ పి. ఫరూక్ వలి ఎ. సుజిత్ కుమార్ ఆర్. హుసేన్ బాష ఆరుగురు విజయం సాధించారు వీరు సాధించిన విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు అభినందనలు తెలిపారు అలాగే ప్రోత్సాహం అందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఉపాధ్యాయులు నారాయణ కుమార్ బాబు పూజారి శ్రీనివాసులు, హుసేనయ్య రామగోవిందయ్య లక్ష్మీనారాయణమ్మ ,జయమ్మ రామచంద్రారెడ్డి, శివశంకర రెడ్డి, వరకుమార్ మునీర్ అహ్మద్ రంగనాయకులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కరపత్రం పంపిణీవిరాళాలు సేకరణ



**బనగానపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో గురువారం పట్టణంలోని తెలుగు పేట మోలాలి స్వామి వీధిలో కరపత్రం ఇస్తూ విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రజలను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే కాలనీ వాసులకు మండలంలోని ప్రజలకు సిపిఐ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి మహిళా సమైక్య మండల కార్యదర్శి స్వరూప ఏలేశ్వరమ్మ రైతు సంఘం సభ్యులు రాముడు కార్మిక నాయకులు సుబ్బయ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్ నవీన్ పాల్గొన్నారు

## 25 లోపు ఇంటి పన్నులు చెల్లించాలి

– డివిజన్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి




**కౌతాళం, మార్చి 05, ప్రభాతవార్త;** ఈనెల 25వ తేదీలోపు కౌతాళం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంటి పన్నులన్నీ స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా చెల్లించాలని డివిజన్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి సంబంధిత పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన గృహ పన్ను, నీటి పన్ను, ఇతర పన్నులు ఆన్‌లైన్ ద్వారా స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్‌లో చెల్లించే సౌకర్యంపై తెలియజేస్తూ వసూలుకు ప్రత్యేక డ్రైవ్ న్విహించారు. గ్రామంలో తాగునీరు సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, మరమ్మతులు, మౌలిక సదుపాయాల నిర్వహణకు అవసరమైన నిధులు పన్నుల ద్వారా సమకూరుతాయన్నారు. పన్నుల వసూళ్లల్లో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి యోగిస్వామిరెడ్డి, సర్పంచ్ పాల్‌దినకర్ పాల్గొన్నారు.

## డా.బాబాసాహెబ్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం..!



**మంత్రాలయం, మార్చి 05, ప్రభాతవార్త;** మంత్రాలయం లో డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంఇ కార్యక్రమం ఘనంగా నిర్వహించి ఐక్యత చాటుదామని ఎమ్మార్పీఎస్ ఏపీ రాష్ట్ర వ్యవస్థాక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పేర్కొన్నారు. గురువారం మంత్రాలయంలోని ప్రైవేట్ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఏపీ రాష్ట్ర వ్యవస్థాక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని మంత్రాలయం పట్టణంలో జగ్జీవనన్‌రామ్ విగ్రహం పక్కనే ఏప్రిల్ 14వ తేదీన ఘనంగా జరుపుకుందామన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలోని దళిత టీడీపీ, వైఎస్సార్సీపీ, జనసేన, బీజేపీ నాయకులు, బీసీ మైనార్టీ, ఓసీ కులాల అందరూ కదూఆ కలిసికట్టుగా ఒకే వేదిక ద్వారా ఐక్యతాన్ని చాటాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. జైభీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాదిగ రత్నం, జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు దేవరపాట అనిల్‌కుమార్, కందనాతి మారెన్న, నాగేంద్ర, జైభీమ్ నాయకులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చేయడం వల్ల అనర్థాలే ఎక్కువ...

– బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి – బాల్యవివాహాలు చేస్తే జైలుకే..



**దేవనకొండ, మార్చి 05, ప్రభాతవార్త;** బాల్యవివాహాలు చేయడం వల్ల అనర్థాలే ఎక్కువగా ఉంటాయని, బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా బాల్యవివాహాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని దేవనకొండ పీహెచ్‌సీ డాక్టర్ విజయ్‌భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని కరివేముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న వైద్యాధికారి విజయ్‌భాస్కర్ బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ ఏమీ తెలియని వయస్సులో బాల్యవివాహం చేయడం వల్ల బాలికలు మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడతారన్నారు. గర్భం దాల్చినప్పుడు కష్టతరంగా మారుతుందన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే 1098కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాపనదొడ్డిలో సుంకులమ్మ,పెద్దమ్మ దేవర ఉత్సవాలు



**క్రిష్ణగిరి, మార్చి 5, ప్రభాతవార్త :** మండల పరిదిలోని బాపనదొడ్డి గ్రామంలో ఈనెల 9వతేది నుంచి 10వ తేది వరకు సుంకులమ్మ,పెద్దమ్మ దేవర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుననిగ్రామ పెద్దలు,ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు.సోమవారం రోజు మహా గణపతి పూజ, స్వస్తివాచనం, స్థల శుద్ధి, కంకణధారణం జరుగును.మంగళవారం తెల్లవారు జామున 2గంటల నుంచి 4గంటల లోపు అమ్మవారికి పూజ కార్యక్రమాలు జరుగునన్నారు.ఈ పూజకార్యక్రమాల్లో భక్తులు అ ధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ఉత్సవాల సంద ర్భంగాపలు సాంస్కృతిక కార్యక్రమాలు,చెక్కభజన కార్యక్రమం జరుగును.ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తాదులకు అన్నదాన వితర ణ కార్యక్రమం నిర్వహింపబడనన్నారు.

## కోడుమూరు పిఎస్‌లో విఆర్వోపై ఫిర్యాదు

**కోడుమూరు,మార్చి 5, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ఒక విఆర్వోపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముడుములగుర్తి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 344-3 కింద రెండు ఎకరాల 3 సెంట్ల భూమి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. అయితే ఈ భూమి తనదే అని నమ్మబలికి కోడుమూరు పట్టణానికి చెందిన ఈడిగ బడెసా అనే వ్యక్తికి 7లక్షల 50వేల రూపాయలకు ఇక్కడ పనిచేసే విఆర్వో విక్రయిస్తూ ఇందుకు అడ్వాన్స్‌గా 1 లక్షల రూపాయలుగా తీసుకున్నట్లు తెలసింది. ఆ తరువాత ఈ భూమిని కొనుగోలు చేసుకున్న ఈడిగ బడెసా విచారణ చేయగా ఆ భూమి ఇతరుల పేరు మీద ఉన్నట్లు సూచించడమే గాక ఆ భూమి కోడుమూరు సహకార సంఘంలో రుణం తీసుకున్నట్లు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో మోస పోయిన బాదితుడు ఈడిగ బడెసా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనకు మోసం చేసిన విఆర్వోపై తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని స్థానిక పోలీసు అధికారులను కోరారు.

## నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో టోపీలు పంపిణీ



**హొళగుంద, మార్చి 05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో గురువారం ఉచితంగా టోపీలను పంపిణీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అలాగే ఎండాకాలంలో అధికంగా ఎండలు ఉండడం వల్ల పాఠశాల యాజమాన్యం వారు పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచితంగా టోపీలను పంపిణణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుధారాణి, కబీర్‌సాబ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ ఎండలో తిరిగే టప్పుడు ఈ టోపీలను తప్పకుండా ధరించాలన్నారు. అలాగే ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు, పాఠశాల యాజమాన్యం గోపీనాథ్, బి.మల్లికార్జున, కె.నాగప్ప, వి.కొట్రేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**– విద్యార్థులు విజ్ఞాన శాస్త్రవేత్తలు కావాలి ; ఎంఈఓలు సుధారాని, కబీర్‌సాబ్**

విద్యార్థులు విజ్ఞాన శాస్త్రవేత్తలు కావాలని ఎంఈఓలు సుధారాని, కబీర్‌సాబ్ సూచించారు. ఈ మేరకు గురువారం భారతీయ భౌతిక శాస్త్రవేత్త సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న జ్ఞాపకార్థంగా మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ కన్నడలో విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓలు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించారు. ప్రాథమిక స్థాయిలో 4వ తరగతి విద్యార్థి మల్లికార్జున, ఉన్నత స్థాయిలో ఎ.భాస్కర్ తదితర విద్యార్థులు శాస్త్రవేత్తల వేషధారణలో అలరించారు. విద్యార్థులు ప్రయోగాత్మకంగా ఆలోచించాలని పిలుపునిచ్చారు.

## బీసీవై నేత రామచంద్రయాదవ్ దెబ్బకు స్పందించిన టీటీడీ బోర్డు కమిటీ సభ్యులు



**హొళగుంద, మార్చి 05, ప్రభాతవార్త;** భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22వ తేదీన బీసీ సింహ గర్జన భారీ బహిరంగ సభలో చారిత్రాత్మకంగా యావత్తు భారతదేశం గర్వించే విధంగా శ్రీకృష్ణుడి జాంబవతి దేవి వివాహం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అదే సభలో బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జాంబవతి దేవస్థానం అన్ని చోట్ల కూడా నిర్మాణణ చేపట్టబోతున్నామని బహిరంగ సభలో మాట ఇవ్వడం జరిగింది. అలాగే కూటమి ప్రభుత్వం రామచంద్ర యాదవ్ దెబ్బకు దిగొచ్చి ఒంటిమిట్ట కోదండ రాముని దేవస్థానం ఎదురుగా 108 అడుగుల ఎత్తు గల జాంబవంతుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా టీటీడీ కమిటీ నిర్ణయం తీసుకుంది. రామచంద్రయాదవ్ పోరాటంలో భాగంగా కూటమి సర్కార్ దిగొచ్చి ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు బీసీవై పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసిన అధికారులు



**కౌతాళం, మార్చి 05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో అగ్ని ప్రమాదానికి గురైన స్కూటర్ మెకానిక్ షాపును గురువారం ఆర్ఐ తిక్కస్వామి, వీఆర్వో నరసింహులు పరిశీలించారు. యజమాని సభాపతిని అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో మెకానిక్ షాపులో స్కూటర్లు, ఇతర పరికరాలు దగ్ధమై భారీ ఆస్తి నష్టం జరిగిందని, ఈ ప్రమాదం వల్ల నష్టపోయిన స్కూటర్ మెకానిక్ షాపు యజమానికి ప్రభుత్వం వెంటనే తగిన ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని టీడీపీ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రప్ప, సామేలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడండి

– జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి రాజేంద్రబాబు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదరి శ్రీ లీల వెంకటశేషాద్రి



**ఆదోనిలీగల్, మార్చి 05, ప్రభాతవార్త;** ఈనెల 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి రాజేంద్రబాబు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదరి శ్రీ లీల వెంకటశేషాద్రి అన్నారు. గురువారం ఆదోనిలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా పోలీసు అధికారులు, న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాజీ కాబడే, పరిష్కార దశలో ఉండే, బ్యాంకులకు సంబంధించిన కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు మంచి మార్గమన్నారు. అనంతరం ఆదోని సబ్‌జైలును తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, ప్యానల్ లాయర్ ఆనంద్, చంద్రయ్య, డాక్టర్ విష్ణు, జైలు సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో బాలికలకు భద్రత..

: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం.. : కస్తూరీబా పాఠశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన..



**కోసిగి, మార్చి 5, ప్రభాతవార్త :** బాలికలు, మహిళలు ఆపద సమయంలో ఉపయోగపడే శక్తి యాప్‌ను ఉపయోగించుకోవాలని, ముఖ్యంగా శక్తి యాప్‌తో బాలికలకురక్షణ, భద్రత కలుగుతుందని శక్తి టీమ్ పోలీసు నాగన్న పేర్కొన్నారు.. అంతర్జాతీయ మహిళల దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీల్‌ఆదేశాలమేరకు స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ షబానా ఆజ్మీన్ అధ్యక్షతనగురువారం ఆపరేషన్ చిన్నారి తల్లి కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఇందులో ముందుగా ఫోక్సో చట్టం గురించి బాలికలకు వివరించారు..అలాగే బాల్య వివాహాలపై బాలికలకు అవగాహన కల్పించారు..అనంతరం శక్తి టీమ్ నాగన్న మాట్లాడుతూ విద్యార్థినిలు లక్ష్యంపై దృష్టిసారించి చదువుకోవాలని, ఆకర్షణలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.. సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని, బాల్యవివాహాలు చేయటం చట్టరీత్య నేరమన్నారు..బాల్య వివాహాల నిర్మూలనలో అధికారులులతో పాటు ప్రజలు భాగ స్వాములు కావాలన్నారు.. చిన్న వయసులోనే బాల్య వివాహాలు జరిగితే బాలికలకు మానసిక ఎదుగుదల ఉండదన్నారు.. అనారోగ్యసమస్యలు వస్తాయన్నారు..ఇక చిన్న పిల్లల పట్ల అశ్లీలంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. ఇక తమకు ఆపద ఉందని తెలిస్తే వెంటనే పోలీసు ఎమర్జెన్సీ నంబర్లు 112, 1098లకు ఫోన్ ఎలా చేయాలో తెలిపడం జరిగింది..అనంతరం అందరి బాలికలు ప్రతిజ్ఞలు చేసారు.. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు సుకన్య గౌసియా, తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 6న చలో విజయవాడ



**పగిడ్యాల, మార్చి 5, ప్రభాతవార్త :** ఏపి.సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలనీ ఈ నెల 6న చలో వియవాడ కార్యక్రమం చేపట్టామనీ మండల నాయకులు ఈ.రామకృష్ణ బి.మదు, వైసి ఎర్రన్న తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 6న నిర్వహిస్తున్న చలో వియవాడ కార్యక్రమంలో పాల్గొనేందుకు మాస్ లీవ్ మంజూరు చేయాలనీ ఎంఈఓ పి.సుభాన్‌కు వినతిపత్రం గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షపథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు ,సేవా నిబంధనలు, క్రమబద్ధీకరణ, కనీసం టైమ్ స్కేల్ అమలు,హెచ్ఆర్‌పి పాలసీ రూపకల్పన, ఉద్యోగ భద్రత సంక్షేమ సౌకర్యాలు కల్పించాలనీ రెండు దఫాలు ప్రభుత్వంతో చర్చించినా ఫలితంలేదన్నారు. అసెంబ్లీ సమావేశంలో కూడా చర్చకు రాలేనందున ఉద్యోగుల ఆత్మగౌరవ, హక్కుల పరిరక్షణార్థం కార్యక్రమం చేపట్టామన్నారు.ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలో పనిచేస్తున్న సిబ్బందికి మాస్ లీవ్ మంజూరు చేయాలనీ ఎంఈఓ పి.సుభాన్ ను కోరామన్నారు. అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**మంత్రాలయం, మార్చి 05, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు పేయింటింగ్ పోటీలు కూడా నిర్వహించామన్నారు. జీవితంలో మహిళల ప్రాముఖ్యతపై వివరంగా రాయడానికి విద్యార్థులలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. కావునా సమాజంలోని ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించాలని కోరారు.

## ఆటోను ఢీకొన్న లారీ...

– ఇద్దరికి తీవ్ర గాయాలు... ఆసుపత్రికి తరలింపు



**మంత్రాలయం, మార్చి 05, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తుంగభద్ర నది వంతెనపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం బిచ్చాలి గ్రామానికి చెందిన ప్రకాష్ అనే వ్యక్తి పంచముఖీ నుంచి ప్రయాణికులతో మంత్రాలయంకు వస్తున్నాడు. అయితే తుంగభద్ర నది వంతెనపై వస్తున్న సమయంలో ఎదురుగా ఓ లారీ వస్తూ ఆటోను ఢీకొంది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ ప్రకాష్, ఆటోలో ఉన్న మాధవరం గ్రామానికి చెందిన ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గాయపడిన వారిని మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాధవరం పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు శిక్షణ



**చాగలమర్రి, మార్చి 5, ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ ఉన న్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అటల్ టింకర్ ల్యాబ్ ఆదునిక శాస్త్రీయ విజ్ఞానంపై శిక్షణ కార్యక్రమం హెచ్‌ఎం జీవయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శిక్షణలో స్థానిక పాఠశాల విద్యార్థులతో పాటు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పాల్టొంటారన్నారు. బౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిలు ఎస్తేరు క్లోరేన్స్, సంగీత లక్ష్మీల పర్యవేక్షణలో ఏటిఎల్ శిక్షకులు మహేష్ మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శాస్త్రీ, దస్తగిరి, శివరామకృష్ణ, ప్రసన్న లక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 12న కెజిబివి పాఠశాల ప్రవేశాలకు ధరఖాస్తులు

**బేతంచెర్ల, మార్చి 5, ప్రభాతవార్త:** ఈనెల 12వ తేది నుండి ఏప్రిల్ 1 వరకు6వ తరగతి ప్రవేశాల కోసం కెజిబివి నందు బాలికలకు ప్రవేశ ధరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా స్వీకరించనున్నట్లు ఎంఈవో సోమశేఖర్ గురువారం తెలిపారు. అర్హతల గల బాలికలు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన వారి జాబితాను ఏప్రిల్ 13న వెల్లడించడం జరుగుతుందన్నారు. అనాథ బాలికలకు బడి బయట ఉన్న బాలికలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.

# వైసీపీ నాయకులు పివి శివరామిరెడ్డిపై.. కత్తితో దాడి..!

**ఆళ్లగడ్డ, మార్చి 5, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డ తాలూక వైసీపీ నాయకుడు, ప్రముఖ కాంట్రాక్టర్ పివి శివరామిరెడ్డిపై గురువారం గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడిచేశారు. పట్టణంలోని కాసింతల క్షేత్రానికి వెళ్లె రహదారిలోని పివిఎస్ఆర్ గోడౌన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. పివి శివరామిరెడ్డి తన వేర్‌హౌస్‌లోని కార్యాలయంలో కూర్చొండగా ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు మాస్క్‌లు పెట్టుకొని శివరామిరెడ్డిపై కత్తులతో దాడిచేయడం జరిగింది. అక్కడున్న సిబ్బంది దాడికి పాల్పడినవారిని అడ్డుకోవడంతో దాడిచేసిన వ్యక్తులు పరార్ అయ్యారు. దాడిలో గాయపడ్డ శివరామిరెడ్డిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి హుటాహుటిన తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి తెదేపా నేత ఎవి



సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బివి రామిరెడ్డి, వైకాపా నాయకులు డా.శీలం సురేంద్రా రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి, కూలూరు నరసింహారెడ్డి తదితర నాయకులు ఆసుపత్రికి చేరుకొని ఆయన ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు.

ఇలా ఉండగా వైకాపా నేత శివారామిరెడ్డిపై దాడిని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డిలు ఖండించారు. దాడిచేసిన వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. అలాగే భర్తపై దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్న కొండాపురం సర్పంచ్ మాధవిలత ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి చేరుకొని కన్నీటిపర్యంతం అయ్యారు. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం శివరామిరెడ్డిని మెరుగైన చికిత్స కోసం నంద్యాల ఉదయనంద ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ పివి శివరామిరెడ్డి సిఐ యుగంధర్, ఎస్ఐ నగినాలు కలిసి దాడి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ యుగంధర్ తెలిపారు.

# కొలనుభారతి క్షేత్ర అభివృద్ధికి సహకరించాలి

**కొత్తపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:**
నందికోట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపంలో నల్లమల ఫారెస్టులో వెలసిన శ్రీకొలనుభారతి అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరించాలని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కోరారు. ఆయన ఈవిషయమై గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ఏకైక సరస్వతీ క్షేత్రం కొలనుభారతి క్షేత్రమని తెలిపారు. కొలనుభారతి క్షేత్రం అభివృద్ధి చేసేందుకు క్షేత్రాన్ని శ్రీశైలం దత్తత తీసుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జనవరి నెలలో జరిగిన వసంత పంచమి



సరస్వతి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు శ్రీశైలం కమిటీ దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చారన్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం అనగా తెలుగు రాష్ట్రాల్లో గుర్తుకు వచ్చేది బాసర అమ్మవారు. కాని రాష్ట్రం విడిపోయిన తరువాత మన రాష్ట్రంలో వున్న ఏకైక క్షేత్రం కొలనుభారతి క్షేత్రం అన్నారు. కొలనుభారతి క్షేత్రానికి బిటి రోడ్డు అనుమతి ఉంది కానీ అటవీశాఖ అధికారులు అవరోధం కల్పిస్తున్నారన్నారు. అలాగే ఆలయానికి కావాల్సిన విద్యుత్ సౌకర్యాన్ని అటవీశాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అటవీశాఖ అధికారులకు తగిన అవగాహన కల్పించి విచారణ చేసి సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంబంధిత మంత్రులను ఆయన కోరారు.

## వైసీపీ కోడుమూరు అసెంబ్లీ పరిశీలికలుగా ఆర్ పురుషోత్తం రెడ్డి

**: అభినందనలు తెలిపిన మండల వైసీపీ నాయకులు..**

**పెద్దకడబూరు మార్చి 5 ప్రభాతవార్త :**



పెద్దకడబూరు మండల వైసీపీ నేత రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కంబదహాల్ రెడ్డి పురుషోత్తం రెడ్డి కోడుమూరు వైసీపీ అసెంబ్లీ పరిశీలికలుగా నియమితులయ్యారు ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు గురువారం వైసిపి కేంద్ర కార్యాలయం విడుదల చేసింది పెద్దకడబూరు మండలానికి చెందిన పురుషోత్తం రెడ్డికి అసెంబ్లీ పరిశీలికలుగా ఎన్నికైనందుకు పలువురు మండల వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా కోడుమూరు అసెంబ్లీ పరిశీలకులు పురుషోత్తం రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అసెంబ్లీ పరిశీలకులుగా ఎన్నిక చేసినందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి సీనియర్ నేత సీతారాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు కోడుమూరు ఇంచార్జ్ హర్షవర్ధన్ రెడ్డి అలాగే సమన్వయకర్త ఆదిమూలం సతీష్ లతో కలసి పార్టీ బోలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని వైసీపీకి పూర్వం తీసుకొస్తామన్నారు

## మాజీ సర్పంచ్‌ని పరమార్శించిన ఎంపీ బైరెడ్డి శబరి

**:మోమిన్ షబానకు ధైర్యం నింపిన ఎంపీ బైరెడ్డి శబరి**

**ఆత్మకూరు మార్చి 5 ప్రభాతవార్త**



హైదరాబాద్ లోనీ సింధు హాస్పిటల్ లో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘం మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్ బి కి మేజర్ సర్జరీ జరిగింది. విషయం తెలుసుకున్న నంద్యాల పార్లమెంట్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానతో కలిసి గురువారం ఆసుపత్రిలో ఆమెను పరమార్శించి, ఆసుపత్రి వైద్యులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి మోమిన్ అక్తర్ బి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీకి మోమిన్ ఉసెన్ సా, మోమిన్ జిలాని సుధీర్ఘంగా సర్పంచ్ లుగా పనిచేశారు. మహిళా రిజర్వేషన్ కావడంతో మాజీ సర్పంచ్ జిలాని భార్య మోమిన్ అక్తర్ బిని సర్పంచ్ గా పోటీ చేయించి గెలిపించారు. ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ చరిత్రలో మోమిన్ కుటుంబం సుమారు 50 ఏళ్ల గ్రామ సర్పంచ్ గా పాలన చేయడం ఒక చరిత్ర. మేజర్ ఆపరేషన్ అనంతరం కోలుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేస్తూ అమ్మ ఆరోగ్యం బాగుంటుంది అని కూతురు మోమిన్ షబానాకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మనో ధైర్యం చెప్పారు

## ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

**నంద్యాల, మార్చి 5, ప్రభాతవార్త.**

**ప్రతినిధి:**



ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసీఏ విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న మురు్తజాకు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం (తిరుపతి) డాక్టరేట్ ప్రధానం చేసింది. ప్రొఫెసర్ జి అంజన్ బాబు పర్యవేక్షణలో ఏ ప్రిడిక్టివ్ అనాలిటిక్స్ అన్ కోవిడ్-19 పెండెమిక్ యూజింగ్ డిప్ లెర్నింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ముర్తుజా డాక్టరేట్ పొందారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో డిప్ లెర్నింగ్ అధారిత ప్రిడిక్టివ్ అనలిటిక్స్ ఈపరిశోదన విద్యావర్గాల్లో విశేష ప్రశంసలు పొందింది. ఈసందర్భంగా ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డా. శాంతిరాముడు మేనేజింగ్ డైరెక్టర్ ఎం శివరామ్, ప్రిన్సిపాల్ డా. టి జయచంద్రప్రసాద్, డైరెక్టర్ డివి అశోక్‌కుమార్, ఎంసిఏ విభాగధిపతి డా.కె సుబ్బారెడ్డి తదితరులు డాక్టరేట్ సాధించిన ముర్తుజాను ఘనంగా అభినందించారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు విరాళం

**బనగానపల్లె మార్చి 5 ప్రభాతవార్త:**
మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కు తిరుపతి జిల్లా, వడమాల పేట మండలం, బేరివానికందిరీగ గ్రామ వాస్తవ్యులు మందాడి మణి ధర్మపత్ని రాధ వారి కుమార్తె బ్రిందా వారి కుటుంబ సభ్యులు గురువారం ఆలయ అభివృద్ధి కొరకు రూ. 1,00,000 చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక పండితులకు అందచేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ప్రజా అవసరాలు తీర్చడమే లక్ష్యం..!

**: రూ.8 లక్షల సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు.**

**అవుకు మార్చి 5 ప్రభాతవార్త:** ప్రజా అవసరాలు తీర్చడమే లక్ష్యంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. అవుకు మండల పరిధిలోని శివవరం గ్రామంలో మంత్రి సొంత నిధులతో రూ.8 లక్షలు వెచ్చించి శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గురువారం మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి హాజరై మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అలాగే ఎల్లప్పుడూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రమైన తాగునీరు అందించడం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల పెంపుదల కోసం



మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. బనగానపల్లె నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతు న్నారని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు అమలు చేసి ప్రజలకు మరింత సేవ అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె , అవుకు ళిజూళీ ఏఈలు సాయి క్రిష్ణ, సాయి కుమార్ రాజ్, టీడీపీ మండల అధ్యక్షులు ఉగ్రసేన రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు మారం పుల్లా రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, మల్లు శేఖర్ రెడ్డి, బొల్లపు రాజశేఖర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగినప్పుడే మంచి వ్యక్తిత్వ నిర్మాణం సాధ్యం

**- రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్**

**కర్నూలు విద్య, మార్చి 5, ప్రభాతవార్త.:**
విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉన్నప్పుడే మంచి వ్యక్తిత్వ నిర్మాణం సాధ్యమవు తుందని రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఆచారయ వి వెంకటబసవరావు పేర్కొన్నారు. రాయలసీమ యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ విభాగం ఎన్ఎస్ఎస్ స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆర్‌టిసి బస్టేషన్ ప్రాంగణంలో చేపట్టిన భారీ ఒక రోజు పరిశుభ్రతా కార్యక్రమం ఆయన వర్శిటిలో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా రాయలసీమ విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కర్నూలు బస్టాండ్ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలపట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులకు ఉందని ఆయన హితవు పలికారు. పచ్చదనంతో పాటు




పరిశుభ్రతను కాపాడుకున్నప్పుడే భవిష్యత్తు తరాలు భద్రంగా మనుగడ సాగించగలవన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని ప్రతిపౌరుడు తెలుసుకోవాలని ఆచార్య ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు పిలుపునిచ్చారు. పచ్చదనం పరిశుభ్రత కార ్యక్రమాల్లో భాగంగా వర్శిటిలో తరచుగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వర్శిటి ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.పి నాగరాజు తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన డిపో మేనేజర్ కె సుధారాణి, ఆర్టీసి కంట్రోలర్ వాసుదేవరెడ్డితో పాటు ఆర్టీసీ అధికారులకు వర్శిటి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వర్శిటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.కె వెంకటరత్నం, డా.బి విజయుడు, డా.నాగచంద్రుడు, శివప్రసాద్‌రెడ్డితో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక లక్ష్మీరంగనాయక స్వామి తిరుణాల

**- రంగల్‌దర్వేసి కాద్రి, శ్రీ లక్ష్మీసమేత రంగనాయస్వామిని దర్శించుకున్న టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి**





**గడివేముల, మార్చి 05, ప్రభాతవార్త;**
గడివేముల మండలంలోని వండుట్ల గ్రామ సమీపాన గల లక్ష్మీరంగనాయక స్వామి ఆలయం వద్ద గురువారంనాడు తిరునాళ్ల కార్యక్రమం జరిగింది. మత సామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లింలు తిరుణాలలో పాల్గొన్నారు. హాజరత్ రంగల్ దర్వేశి, ఖాద్రి స్వామివారికి ప్రత్యేకంగా దట్టీలు, కిస్తీలు నిర్వహించి ప్రత్యేక ఫాతేహాల్ సమర్పించారు. అలాగే భక్తులు లక్ష్మీ సమేత రంగనాయకస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఛైర్మన్ రామకృష్ణుడు, వంగాల మురళిరెడ్డి, ఆలయ ఈఓ స్వర్ణముఖి, ధర్మకర్తలు తగు ఏర్పాట్లు చేశారు. ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రీన్ కో సోలార్ ప్లాంట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కర్నూలు అమీలియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మందుల పంపిణీ చేశారు. గడివేముల ఎస్ఐ సీసీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

- లక్ష్మీరంగనాయకస్వామి, వరంగల్ దర్వేసి కాద్రిలను దర్శించుకున్న టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి

నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి రంగల్ దర్వేసి కాద్రి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే శ్రీ లక్ష్మి సమేత రంగనాయకస్వామిని దర్శించుకుని కాయా కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కింద.. చెక్కులు పంపిణీ

**: పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్నాం : టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి**



**పెద్దకడబూరు మార్చి 5 ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వ హాయంలో పార్టీలతో సంబంధం లేకుండా వైసిపి కార్యకర్తలకు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు అందిస్తున్నామని టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ లు అన్నారు గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త దయ్యాల షబ్బీర్ భాషా గతంలో వాలంటరీగా పనిచేసిశారని అతని భార్యకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 20 వేల 480 రూపాయలు చెక్కును అందించడం జరిగిందన్నారు అలాగే జాలవాడి గ్రామానికి చెందిన వడ్డే రమేష్ భార్య సునీతకు 30 వేల రూపాయలను చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు సీఎం చంద్రబాబు నాయుడు పేదల వైద్యానికి అధిక ప్రాముఖ్యత ఇస్తూ వైద్యం కోసం ఖర్చు చేసుకున్న వారు దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఇంకా ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చు చేసుకున్న వారు ఉంటే బిల్లును తీసుకొస్తే వాటిని పరిశీలించి సీఎం ఆఫీస్ కు పంపించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు జాలవాడి టిడిపి నాయకులు బోయ ముక్కన్న తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు అర్బన్ హెల్త్ కేంద్రంలో వైద్య అధికారినిగా బాధ్యతలు

**: ప్రజా సేవ కోసమే పాటుపడుతా : డాక్టర్ మారుఫ్ ఆసియా**

**ఆత్మకూరు మార్చి 5 ప్రభాతవార్త :**



పట్టణంలోని అర్బన్ హెల్త్ కేంద్రంలో గురువారం వైద్యాధి కారిణిగా డాక్టర్ మారుఫ్ ఆసియా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యవృత్తిలో ప్రజలకు సేవలందించడం ఎంతో మహాభాగ్యం అని కొనియాడారు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు ముఖ్యంగా వేసవికాలంలో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు అధిక ఎండ ఉష్ణోగ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలన్నారు అర్బన్ హెల్త్ కేంద్రంలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేది విధంగా వైద్య సేవలు ప్రజలకు విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు నాకు వైద్య అధికారినిగా అవకాశం కల్పించిన వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారు లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## తంగరడోన లో గడ్డివామి ధగ్దం రూ.80 వేలు నష్టం



**ఆస్పరి, మార్చి 5, ప్రభాతవార్త:**
మండల పరిదిలోని తంగరడోన గ్రామంలో కురువ నరసింహులు రైతుకు చెందిన గడ్డివాము దగ్ధం కావడంతో దాదాపు రూ.80 వేలు నష్టం జరిగిందని రైతు తెలిపారు. గురువారం జరిగిన ఈ సంఘటనపై భాధితుడు రైతు మాట్లాడుతు వృషభాల కోసం రెండు ట్రాక్టర్ల వరిగడ్డి, ఒక ట్రాక్టర్ జొన్నసొప్ప కొనుగోలు చేసి వాము వేశానన్నారు. గడ్డివాము పై కరెంట్ తీగలు ఉండడంతో ఆ తీగలు తెగి గడ్డివాము పై పడడంతో గడ్డివాము మొత్తం ధగ్ధమైందన్నారు. చుట్టుప్రక్కల ప్రజలు మంటలను ఆదుపు చేసినప్పటికి ఆదోని నుంచి ఫైర్ ఇంజన్ గ్రామానికి వచ్చే లోపు గడ్డివాము పూర్తిగా కాలిపోయి బూడిద అయిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం భాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## పెట్నికోట రోడ్డులో రెండు మోటార్ సైకిల్ ఢీ

**కలిమిగుండ్ల, మార్చి 5, ప్రభాతవార్త.:**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట రోడ్డులో రెండు మోటార్ సైకిళ్ళు ఢీకొన్నాయి. వివరాల్లోకి వెళ్లితే పెట్నికోట గ్రామానికి చెందిన బాల కంబయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలు గాక, 108కు ఫోన్ చేయగా 108 సిబ్బంది హుటాహుటిన వెళ్లి చికిత్స నిమిత్తం కొలిమిగుండ్ల రాగ మెరుగైన వైద్యం కోసం తాడిపత్రి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి ప్రభుత్వ వైద్యాధికారులు ఇంకా మెరుగైన వైద్యచికిత్సకోసం అనంతపురంకు తరలించారు. ఇరువురు పెట్నికోట గ్రామానికి చెందిన వారని 108 ఫైలెట్ పవన్‌గోపాల్ తెలిపారు.

## కళ్యాణం కమనీయం.. రంగనాయకస్వామి కళ్యాణం

**- ఘనంగా శ్రీ లక్ష్మీ రంగనాయకస్వామి కళ్యాణం**



**గడివేముల, మార్చి 05, ప్రభాతవార్త;**
మండలంలోని వండుట్ల గ్రామ సమీపాన గల ఎర్ర కనుమ కొండలలో వెలిసిన రంగస్వామి ఆలయంలో గురువారంనాడు శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత రంగనాయకస్వామి కళ్యాణం కమనీయంగా జరిగింది. ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను గని గ్రామం నుంచి రంగనాయకస్వామి ఆలయం వద్దకు తీసుకొచ్చారు. ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి, అనంతరం కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. స్వామివారి తరపున కళ్యాణ పెద్దలుగా రామచంద్రుడు, అరుణమ్మ దంపతులు కూర్చొని కళ్యాణాన్ని నిర్వహించారు. అర్చకులు నరసయ్య, అజయ్ ఆచార్యులు వేద మంత్రోచ్ఛరణ నడుమ కళ్యాణం కమనీయంగా జరిగింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి కళ్యాణ వేడుకల్లో పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగాల మురళిరెడ్డి, మండల అధ్యక్షులు దిలీప్‌కుమార్‌రెడ్డి, ఆలయ ఈఓ స్వర్ణముఖీ, ఆలయ చైర్మన్ రామకృష్ణుడు, దేశం నారాయణరెడ్డి, గంజర్ల గంగాధర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, హర్షవర్ధన్, కృష్ణయాదవ్, దేశం రమణారెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.